# వెన్నెల నీడ

భమిడిపాటి రామగోపాలం



ఉన్న నాలుగు సెకండ్‌క్లాసు కంపార్టుమెంటులోనూ రెండూ పోల్చాలా ఉన్నాయని చెప్పలేరు. ఒకదాంట్లో ఎవరో మిలిటరీ ఆఫీసర్లు ఉన్నారని ఎక్కలేదు. నాలుగో దాంట్లో ఎవరో ముగ్గురు నలుగురున్నా శ్యామల అందులోనే ఎక్కింది. "రండీ! ఇంకా లేట్లైతే ఈ ఉన్న చోటుకూడా ఉండదు!" అంటూ భర్తను హెచ్చరించింది.

చంకలో పిల్ల, చేతిలో సంచీ, వెనకాలతప్పటడుగులు వేస్తున్న అబ్బాయీ, నెత్తిమీది సామానుతో పోర్టరూ—వెంకటేశ్వర్లు సంసార భారం యథావిధిగా రైల్వేప్లాట్‌ఫారం మీదకూడా మోస్తూ వచ్చేశాడు.

"ద్వారపూడిలోనూ, రాజమండ్రిలోనూ దిగేవాళ్ళుంటారండి. సామాను సర్దించండి" అని హడావుడిగా పైబెర్తులూ కిందబెర్తులూ కళ్ళతో వెతికేసింది శ్యామల.

ప్లాటుఫారం వేపుది కాక అవతలివేపున్న బెర్తులో కార్నర్ సీట్లో, ఒకాయన పేపరు చదువుకొంటూ కూర్చున్నారు. మిగతా బెర్తంతా ఖాళీగానే ఉంది. పై బెర్తులో అతనిదే గాబోలు, బెడ్ పరిచి ఉంది. బెడ్ తలాపిన ఫ్లాస్కూ, ప్లాస్టిక్ బ్యాగూ, అందులో పత్రికా పుస్తకాలూ ఉన్నవి.

మధ్య బెర్తు ప్లాటుఫారంవేపు తిప్పి ఉంది; ఖాళీగానే ఉంది.

"పాపని అక్కడ పడుకోబెడదాం" అని చేతిసంచిలో సగానికి కట్ చేసి కుట్టి ఉంచిన బెడ్‌షీటు తీసి కిటికీ పక్కనే పరిచింది శ్యామల. వెంకటేశ్వర్లు చంకలో పిల్లను అక్కడ పడుకోబెట్టాడు.

పోర్టరు సామాను దించి వెళ్ళాడు.

## రెండవ బహుమతి పొందిన కథ

ఏనాడో ఏ కారణంచేతనో చేతికి అందకుండా పోయిన ఫలం అది. అయ్యో, ఆనాడది లభించి ఉంటే ఎంత బాగుండును? అని పిస్తుంది ఎవరికి అయినా—ఎప్పటికి అయినా. అదే గడ్డు సమస్య అయి విషమ పరిణామానికి దారితీస్తుందని ఎవరు అనుకొంటారు?

“మా బెర్తు ఇటు వేపు తిప్పొచ్చునుకుంటా” అంది శ్యామల.

వెంకటేశ్వర్లు మధ్య బెర్తును ఇటు వేపు తిప్పటానికి ప్రయత్నించాడు. అది లొంగటం లేదు. శ్యామల బాబును పక్కకు పట్టుకొని నిలబడ్డది. ఎంతసేపటికీ అతను బెర్తును వంచ లేకపోగా సాయంచేదామని పైటచెంగు దోపుకుని ముందుకు వొచ్చింది.

కార్నర్ సీట్లో ఉన్నాయన “వెయిట్ ప్లీజ్. లెట్మీ హెల్ప్ యూ. డోంట్ ట్రబుల్ యువర్ లేడీ-” అంటూ లేచాడు. అతను సాయంచేయగా బెర్తు లొంగింది.

“అమ్మయ్య!” అంది శ్యామల. “వీట్లో విజయాస్త్రనా ఆయిలు వెయ్యరు గాబోలు ఖర్మ ఇటూ కదలవు, అటూ కదలవు!”

“థ్యాంక్యూ వెరీమచ్,” అన్నాడు వెంకటేశ్వర్లు.

అప్పటికప్పుడే శ్యామల కొడుకు కిటికీ పక్కకు చేరి అవతల తలపెట్టి అటూ ఇటూ చూదామని ప్రయత్నిస్తున్నాడు. కిటికీ కమ్మిల్లో వాడి తల ఇమడక అవస్థపడు తున్నాడు.

“ఒరే నువ్విటు దిగిరా!” అని శ్యామల వాణ్ణి రెక్కపట్టుకుని దించింది. వాడు ఏడుపు లంకించుకున్నాడు. చివరికి వెంకటేశ్వర్లు వాణ్ణి తీసుకొని మెల్లిగా చోటుచేసి కిటికీ పక్కను కూచోపెట్టాడు. “పాపని ఇక్కణ్ణించి తీసి అక్కడ పడుకోబెడితే మాకు సరిపోతుందీ జాగా” అంటూ కూచున్నాడు.

కార్నర్ సీట్లో ఆయనా శ్యామలా వొకర్నొకరు పరీక్షగా చూసు కొంటున్నారు.

ఒకసారి ఆయనవేపూ ఒకసారి శ్యామల వేపూ చూసి మళ్ళీ అటు తిరిగాడు వెంకటేశ్వర్లు.

“ఎక్కడికి వెడుతున్నారండీ, మీరూ?” అని అడిగాడు.

“మా?—ఒంగోల్—” అన్నాడతను ఎటో చూస్తూ.

శ్యామల పిల్లను ఆ బెర్తుమీంచి ఈ బెర్తు మీదికి మార్చింది; దాన్ని ఎడంచేత్తో జోకొడుతూ అతనివేపు ఇంకా చూస్తూనే ఉంది.

ఒక నిమిషం గడిచేలోగా ఎవరూ మాటాడలేదు. వెంకటేశ్వర్లుకుమాత్రం చాలా ఇబ్బందిగానే ఉంది. వాళ్ళిద్దరూ చూసు కోడం సామాన్యంగా లేదు.

ఆ కార్నర్ సీట్లో ఆయన శ్యామలకు బంధువో ఏదో అయివుండాలి. జ్ఞాపకం తెచ్చుకోలేకపోతోందని తెలుస్తూనే ఉంది. తనేమీ సాయంచెయ్యలేకా భరించలేకా ఉన్నాడు. కర్తవ్యతా విమూఢుడై అతడు వారిద్దరికేసీ చూస్తూ ఉండిపోయినాడు.

“మీ దేవూరండీ?” అంది శ్యామల హఠాత్తుగా.

“తుని. మీదో?”

“కాకినాడ. మీరు కాకినాట్లో చదివారా? మా అన్నయ్యకోసం వస్తొండేవారా? మిమ్మల్నెక్కడో చూశాను!”

“నన్ను చెప్పమంటారా?—ఎక్స్క్యూజ్ మీ—”

అట్లా అని అతను సగంలో ఆగిపోయినాడు.

“చెప్పండీ—ఎక్కడో ఎప్పుడో చూసుంటారు. అసలు చిన్నప్పటి ఫ్రెండ్సుని వొకో సమయంలో గుర్తుపట్టలేం. నాకట్లా చాలా సార్లైంది” అంటున్నాడు వెంకటేశ్వర్లు.



మరిచిపోవటం కష్టంలాంటిదని తెలిసినా ఆ స్థితి తప్పించాలని అతని ప్రయత్నం.

"సారీ—నా కెట్లా చెప్పాలో తెలీటం లేదండీ—ఇఫ్ యూ టేకిట్ ఈజీ, మీ వజ్ వన్ ఆఫ్ మై బ్రైడ్స్ టు బి సా" అని అతను సిగ్గుపడ్డాడు.

"నేనూ అదే అనుకున్నాను. లేకపోతే అంత తొందరగా ఎట్లా మరిచిపోతాం?" అన్నాడు వెంకటేశ్వర్లు, ఏమీ తోచక, పరిస్థితిని అదుపులోకి తేలేక.

"ఇప్పుడేం చేస్తున్నారండీ?" అనడిగింది శ్యామల, మెరిసే కళ్ళతో.

ఆరేళ్ళక్రిందట—అతను తనను చూడాని కొచ్చినప్పుడు—తను పదిహేడేళ్ళ పడుచు. స్కూలు ఫైనలు పాసయింది. ఇంటరూ, డిగ్రీ కోర్సూ చదువుదామని తన ఉద్దేశ్యం. పెళ్ళి చేసి అత్తారింటికి పంపుదామని మిగతా వాళ్లందరి ఉద్దేశ్యం. మెజారిటీ నిర్ణయం నెగ్గింది.

అప్పటి కీయనకు ఇరవై రెండేళ్లుంటా యేమో. సంపెంగ వాసన పూసుకొచ్చిన వెన్నెల్లాంటి మత్తు సౌందర్యం అతనిది. గుండ్రని మొహంమీద నాకెందుకని వెనక్కి పారిపోయిన క్రాఫింగూ, ముందుకొచ్చేసిన ముక్కూ మధ్యలో ఉత్తో గడ్డం, పేరుకు తగినట్టుగా "మనోహరం"గా ఉన్నాడని తను అనుకోడం చూడ్డం తనకింకా జ్ఞాపకం వస్తున్నాయి. "చూపుల కొచ్చిన మొగ కుంకని అట్లా చూస్తే వాడేమయిపోతాడూ!" అని మేనమామ దెప్పిపొడుస్తే నలుగుర్లోనూ చెప్పరాని సిగ్గేసింది.

ఎంత చదువయితే ఉండనీ గాని ఆ స్థితిలేని వాడి కివ్వను—అంటూ అమ్మమ్మ నాన్నకు చెప్పింది. ఎం. ఏ. ప్యాసయినప్పటి నుంచీ తాలూకా కచేరీ గుమాస్తాపనికి సిద్ధమై పోతున్నారని నాన్న అభిప్రాయపడ్డాడు. నాకేమో కట్నం అక్కర్లేదన్నారని వాళ్ళు అందరికీ హీనంగా కనబడ్డారు. 'డిప్టీ కలెక్టరు కొడుకయితే మాత్రం! అయినా రిటైర్డు. ఏమిట్లో పోనివ్వూ; ఇంతకూ పిల్లకి వివాహవయస్సు మీరిపోయిందని! ఇంకో సంబంధం రాకపోదులే—' అన్నాడు మామయ్య.

కృష్ణాజిల్లా గన్నవరం తన అత్తవారిది. వెంకటేశ్వర్లు వాటాకు వాళ్ళ నాన్నగారు పోగుచేసిన పదెకరాలు అదీ ఇదీ కలిసివచ్చింది. బియ్యే ప్యాసయి, సర్వీసు కమిషన్లో సెలక్టయి, అక్కడా అక్కడా చేసి బెజవాడ సబ్ కలెక్టరు ఆఫీసులో గుమాస్తాగా ఉంటున్నాడిప్పుడు. తనను పెండ్లాడిన ముహూర్త బలమో, తన అదృష్టమో అన్నారు; చకచకా రెవెన్యూ టెస్టులూ, ఎకవుంట్సూ అవీ ప్యాసయి యూ.డీ. సీ. అయినాడు. రెండు చేతులా సంపాదిస్తాడు.

తన పుట్టింటారైనా—ఏమాట కామాటే చెప్పుకోవాలి—మంచి సంబంధమే చూశారు.

# వెన్నెల నీడ

వాళ్ళు కావాలనుకున్నవన్నీ వెంకటేశ్వర్లులో వున్నాయి. పైగా సరసుడూ, సహృదయుడున్నూ. వ్యవహారదక్షు లయిన కొందరు గుమాస్తాలు ఆఫీసులో అలవాటు పడిపోయి గృహజీవితంలోనున్నూ చాతుర్యం ప్రదర్శించి తన పర భేదం మరిచిపోతారు. వెంకటేశ్వర్లు అట్లాంటివాడు కాదు. అతనికి సాఫ్ట్ కార్నరు వుంది.

చూసిన వాళ్ళందర్నీ పెళ్లి చేసుకోలేం కదా. ఒక మనిషి ఒక మనిషినే పెళ్లాడచ్చు. మిగతా వాళ్ళందరూ అరగంట పరిచయంతో అనంతంగా చీలిపోతారు. ఎప్పుడో, ఎక్కడో వుంటూ "ఫలానా వారబ్బాయి లేడూ, ఆ రోజు మనమ్మాయిని చూట్టానికొచ్చాడే, అతనికి పెళ్ళైటమ్మాయ్—" అని వింటాం. అలాంటి ఒక్కొక్క కబురు మనకు సంబంధించిన ఒక్కొక్క వార్తలాగా వినపడుతుంది. అదే అతన్ని గురించి వచ్చే ఆఖరి వార్త కాబోలు. అంతేమరి; పెళ్ళి కాని అమ్మాయిలకూ అబ్బాయిలకూ పెళ్లే గదా అంతం!

శ్యామల హృదయం ఆనందంతో గంతులు వేసింది. అతణ్ణి చూడగానే ఎవరో ఆత్మీయుణ్ణి చూచినట్లయింది. అతను సిగ్గు పడుతున్నాడని ఆమె గమనించలేదు. అతనిమీద తను చూపిస్తున్న ఆపేక్ష, అతను కనుపించాక తను కనబర్చిన సంతోషం, సామాన్యమైన భర్తకు అసూయ నిస్తాయని తెలిసిన ఆమె లోకజ్ఞానం తాత్కాలికంగా మూగ

గ్రాండుట్రంకు ఎక్స్‌ప్రెస్ రోజూ బోలెడు లేటుగా వస్తుంది. ఒకరోజున ఎందుచేతో అది సరిగ్గాన టైముకు వచ్చింది. ప్రయాణీకు లంతా బ్రహ్మానంద భరితులై ఒక పూలదండ తీసుకెళ్ళి గార్డుమెడలో వేశారు. గార్డు:— "నేనీ గౌరవానికెంత మాత్రము తగనండి. ఎందుచేత నంటే, ఈ రైలు నిన్న రావలసినదండి."

కనమర్లపూడి హనుమంతరావు
(కావలి)

బోయింది.

"ఇప్పుడేం చేస్తున్నారు మీరు?" అనడిగింది శ్యామల మళ్ళీ.

"ఒంగోల్లో సబ్ కలెక్టరుగా ఉంటున్నానండీ—"

అదిరిపడ్డారు వెంకటేశ్వర్లూ శ్యామలా. రైలుకు ఇంజను అప్పుడే అతికినట్లయింది.

* * *

బెజవాడ స్టేషన్లో సామానంతా దించి నిద్ర పోతున్న అబ్బాయిని ఎత్తుకుని శ్యామలను లేపాడు వెంకటేశ్వర్లు. "అప్పుడేవొచ్చేసిందా బెజవాడ?" అంటూ బద్ధకంగా ఒళ్లు విరిచి లేచింది శ్యామల. జారిపోయిన పైట సరిగా కప్పుకొంటూ అప్రయత్నంగా కార్నర్ సీట్లోకి చూసింది.

అతను లేడు.

"ఆయనేరీ?" అంది శ్యామల.

"భోజనానికి పోయాడు. బండాగి పది నిమిషాలు కావస్తూంది. పద."

"అయ్యో, వెళ్ళొస్తాననేనా చెప్పలేదండీ—"

"పద పద. చోటుకోసం వాళ్ళవస పడుతున్నారు. చెబుతూంటే నీకొద్దూ?"

"అబ్బ! వొస్తున్నానండీ!" అని విసుక్కుని పిల్లను తీసింది శ్యామల, లేస్తూ.

ఇంటికి రిక్షా మాట్లాడుకొని కూచున్నారు ఇద్దరూ. శ్యామల మనస్సు పీకుతోంది. 'అతను' ఎంత కాకపోయినా ఏదో కావలసిన వాడనే భావాన్ని చంపుకోలేక పోతోంది. 'సఖ్యం సాప్తపదీనమ్' అని అన్నారు. దాదాపు నూటయాభై మైళ్ళు కలిసి ప్రయాణం చేసి దిగేటప్పుడు "వస్తామండీ" అనైనా చెప్పకుండా ఎవళ్ళ మట్టుకు వాళ్లు వెళ్లిపోవడం బండిలోనూ అంతకుముందూ జరిగిన దానికి చాలా విరుద్ధంగా వుంది. అతన్ని తొందరగా పెళ్లి చేసుకోమనీ పెళ్లికి తనను మరిచిపోకుండా పిలవమనీ మరోసారి చెప్పాలనుకుంది. అతని హోదా తనకు అడ్డదు. లోకానికి అతను సబ్ కలెక్టరు కావచ్చు. కాని తనకు మిత్రసమానుడు. కలుసుకోవడం కష్టమైన మిత్రుల్ని కలుసుకున్నప్పుడు కలిగే ఆనందంకంటే, విడిపోయేటప్పుడు వచ్చే వుత్కంఠా, అది తెలియకుండా చూపే ఉత్సాహం, చాలా అనుభవనీయాలు. రైలు స్టేషనుకు వెళ్లి దిగబెట్టి రైలు కదిలేటప్పుడు "ఉంటాను, ఉత్తరాలు రాస్తూవుండేం?" అనడానికి మనస్సులో ఆత్మీయత పేరుకుపోయి ఇంచుమించు అందరికీ హాయిగా వుంటుంది. రైలు వెళ్ళాక కళ్లలోకి వచ్చే బరువు అప్పుడేమాత్రం స్ఫురించదు.

పాడునిద్ర—ఎప్పుడు పట్టిందో—

అదృష్టవంతుడతను. వాళ్ల నాయనమ్మ తను చచ్చిపోయేలోగా అతని పెళ్లి కావాలని పట్టు పట్టిందట. రెండు మూడు సంబం

ధాలు చూసి ఏ మాటా తేల్చుకోలేని సమయంలోనే ఆవిడ పోయిందిట. ఢిల్లీ వెళ్లి ఐ. ఏ. యస్. ప్యాసయి సబ్ కలెక్టరు అయినాడు. ఇంక రెండు మూడేళ్ళలో జిల్లా కలెక్టరూ అవుతాడట.

తనవాళ్ళు తనకు పదిహేడు వెళ్లి పద్దెనిమిది రాగానే ఏదో కొంప మునిగిపోయినట్టు సంబంధం చూసి పెళ్ళి చేసి తనను పంపించేశారు. తన భర్త ఇంకా రెండు మూడేళ్లలో ఏమీ కాడు.

"అతనా అందరూ ఐ. ఏ. యస్. కి కట్టలేమండీ?"

వెంకటేశ్వర్లు ఉలిక్కిపడ్డాడు. ఆమె ఇంతసేపూ "అతన్ని" గురించే ఆలోచిస్తోందని స్ఫురించిందతనికి. పరాయివాళ్ళ విషయం శ్యామల ఇంతదూరం పట్టించుకోవడం అతను తొలిసారిగా చూచి ఆశ్చర్యపడ్డాడు. కాని అతనామెను ఎప్పుడూ నిరుత్సాహపరచలేదు. భార్యాభర్తలు ఒకరొకరు నిరుత్సాహ పరచుకొని విషయాలు తుంపేస్తే వాళ్ళ అనుబంధాలు చెడతాయని అతని నమ్మకం.

"కట్టొచ్చు. వాడూ పొడుగూ కాళ్ళూ చేతులూ బరువూ ఏవో కొలతలు వుంటాయి. కొన్నాళ్ళకిందట వంశమూ సంప్రదాయం కూడా పట్టుదలగా గమనించేవాళ్లు, పరిపాలనా దక్షత కోసం" అన్నాడతను చల్లగా.

"ఎం. ఏ. పాసవ్వాలా?"

"లేదు. బి. ఏ. చాలు."

అతను అప్పటికే ఎం. ఏ. అయినాడు. వాళ్ళ నాన్నగారు డిప్యూటీకలెక్టరు చేసి రిటైరయినాడు. ఒడ్డూ పొడుగూ మనిషిని చూడగానే ఇతగాడు పెద్ద ఉద్యోగంకోసం పుట్టాడనిపిస్తాడు. బ్రిటీషువాళ్లు మెచ్చుకునే స్ఫురద్రూపం, తెల్లటి చలవగుడ్డలూ. వున్న అవకాశాలన్నీ సద్వినియోగం చేసుకుని చిన్నతనంలోనే కలెక్టరుహోదా పొందాడు. అతను అప్పట్లో కట్నం కావాలనలేదు. కావాలనాలే గాని ఇప్పుడు ముప్ఫయివేలో నలభయివేలో ఇస్తారు. బంగారపుబొమ్మలాటి పిల్లను చేసుకుంటాడు. ఆ అదృష్టవంతురాలు ఎవరో!

తనే అయివుండవలసింది; తనవాళ్లు తెలివిగా ఆలోచిస్తే. ఇంటి చుట్టూ జవాన్లూ, ఏకరాకే అడేళ్ళ బంగళా, మలుకుబడీ; పెద్దజీతం, మంచికారూ, గవర్నమెంటు జీపూ ఇవన్నీ తనవే అవవలసింది. ఆ స్త్రీ, ఆ సీ అంటారు గాని అధికారం ఉన్నవాళ్ళను ఆ స్త్రీపరులూ గౌరవిస్తారుగా!—ఇప్పుడు తను? ఆ సబ్‌కలెక్టరు ఆఫీసులోనే ఒక గుమాస్తా భార్య!

"ఒంగోల్లోనే వుంచేస్తారా, అతన్ని ట్రాన్స్ఫర్ చేస్తూ వుంటారండీ?"

"ఎందుకు చెయ్యరు? ఏణ్ణర్థం · తిరిగేసరికి మళ్లీ ఎక్కడికో—"

"బెజవాడా వెయ్యొచ్చా?"

"ఆ! బెజవాడేం, ఆంధ్రాలో ఎక్కడన్నా వెయ్యొచ్చు; వొకసారి ఆంధ్రకి ఎలాట్ చేశారు గనక!"

ఏమిటో—మేరేజస్ ఆర్ మేడిన్ హెవెన్; అంటారు. తన వివాహం భూమిమీదే జరిగుంటుంది. "ఇంతకీ ఘటనుండాలి, మా అమ్మమ్మ చెప్పినట్టు" అని తను అంటే, "ఎవరమ్మమ్మ నడిగినా అంతకన్నా ఏం చెప్తారు?" అన్నాడతను; వెన్నెల ఒలకబోసినట్లు నవ్వి. పల్చటి తెల్లటి అందం అతనిది. వెన్నెలే అతను; అతనే వెన్నెల.

"ఛీ—ఏమిటి నాకీ పాడాలోచనలు!" అనుకుంది శ్యామల. పెళ్లయినతరవాత ఈ అయిదారేళ్ళలోనూ తనవాళ్లు తన పెళ్లి విషయంలో ఏదో పొరపాటు చేశారని అనుకోడం ఇదే మొదటిసారి. అనుకున్నందుకు విచారించినా అందులో ఉందనిపించే నిజం అనిపిస్తూనే ఉంది.

రిక్షా ఆగగానే శ్యామల వాస్తవ ప్రపంచంలో పడ్డది.

"నేను కేరియరు పట్టించుకోస్తా గానీ నువ్వింటికెళ్లి స్నానానికి వేణ్ణీళ్ళు సిద్ధం చేసిపెట్టు. ఇవుగో తాళంచెవులు" అని వెంకటేశ్వర్లు హోటలుదగ్గర దిగాడు.

"తొందరగా వొచ్చెయ్యండేం!"

* * *

ఇంటికి వెళ్ళి పిల్లలిద్దర్నీ మంచంమీద పడుకోబెట్టి బాయిలరు అంటించి రెండు గదులూ ఊడ్చింది శ్యామల. పదినిమిషాల్లో నీళ్ళు కాగాయి. ధర్మం లేదు. తొరతొరగా రెండుబకెట్లకు నీళ్ళు తోలుపుకొని ఒంటిమీద పోసుకుంది. చీర మార్చుకుని తలా ముఖం సవరించుకుని హాల్లో కొచ్చింది. ఇంతలో వీధితలుపు చప్పుడైంది. "వస్తున్నా!" అని తలుపు తీసింది.

"సబ్‌కలెక్టరు గారి జవాన్నండి."

"ఊహూం. ఏం?"

"అయ్యగార్ని పొద్దున్నే ఎడ్డుమాస్తాగారితో కల్చి రమ్మన్నారండి."

"ఏం వేళాపాళా లేదూ? మేం వొచ్చామని అప్పుడే ఎట్లా కనుక్కున్నారు మీ దొరగారు? ఏమన్నా అంజనం వేశారా?—ఇంకా ఆయన ఇంటికన్నా రాలేదే! ఏమిటీ పంత?—పో, పో!" అని కసురుకుంది శ్యామల.


"ఏందం డమ్మగారూ అట్టా కేకలేస్తారు? ఎడుమాసా గారు ఎదటింట్లోనే గదండి వుంటం! వారితో పిచ్చా, పాటీ మాట్లాడ్తా వుంటే ఎళ్ళిరమ్మన్నారు. మళ్లీ పొందుకుంటా లేమోనని చెప్పొచ్చా. వారో చెప్పండమ్మా—" అని గుమ్మం దిగి చరచరా వెళ్లాడు జవాను.

శ్యామల తలుపుదగ్గరే నిలబడిపోయింది తత్తరపడి. తను ఎందుకన్నదో ఆమాటలు,



* కుమారి మాత్రలు *
బహిష్టు సమయంలో అనేక బాధలు పడే స్త్రీలకు బాధలన్నీ తొలగించును పొడా : రు. 3
స్పెషల్ : రు. 5 అదనపు స్పెషల్ : 8/-
ఇంగ్లీషు నే వ్రాయండి.
P. Devee & Co (M-1) Calcutta-40.

RATNAM'S N-OIL
అంగనరములు బలహీనత చెంది, చిన్నదనమో తిరిగి యథాప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి కలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇంగులో స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25-0-0 లు.
డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904)
ములక పేటబిల్డింగ్స్, అజంపూరా
దగ్గర, హైదరాబాద్-24 (ఆంధ్రప్రదేశ్)

విషపు కోతగాయములు

జామ్-బక్ తో
త్వరితంగా మానును
కోతలు, పగుళ్లు, కీటక కాటులను. త్వరితంగా నివారించును ... కాళ్ల వాపులు, వ్రణములు, కాలిన పుండ్లు, విషగాయములను దూడిగా మాన్పును ... తం గజ్జి నిర్మూలించును. ఏదైన కైననూ జామ్-బక్ వాడ వచ్చును. ఇది చర్మవ్యాధులకు నానావిధ మూలికా ఔషధము. దీనిలో ఎంత ప్రాముఖ్యం, మూలికలు లేవని గ్యారంటీ చేయబడినది.
ఇది చర్మవ్యాధి నివారణకు చర్మసౌందర్యమునకు ఒక్కటే—జామ్-బక్, తిగటగా లేని ఔషధ క్రీమును వాడి చూడండి.
Zam-Buk

జామ్-బక్
మూలికా బామ్
మరియు
ఔషధ క్రీమ్
ఇది మందుల వ్యాపారు లందరివద్దను దొరుకును.
సి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ వారిది.
సోల్ ఏజంట్లు : దాదా & కంపెనీ,
86, నైనప్పనాయకన్ వీధి, మద్రాసు-1

# వెన్నెల నీడ

వాడెట్లా జవాబు చెప్పాడో అంతా మూగగా ఉంది.

"ఏమిటే, ఎవరదీ, లే!" అంటూ వెంకటేశ్వర్లు వచ్చాడు. అతనికి దారి చెయ్యటానికి శ్యామల లోనికి నడిచింది.

"ఏముందీ? ఆఫీసు జవానుట. తెల్లారే వరికి గిన్నున్నారట. యింతేగా వుద్యోగం!"

వెంకటేశ్వర్లు వెనకాలే వొచ్చినహోటలు కుర్రాడు కేరియరు అక్కడే ఉంచబోయాడు. ఇటా ఇటా అని వాణ్ణి లోపలికి తీసుకెళ్ళింది శ్యామల.

వెంకటేశ్వర్లు ఆలోచిస్తూ బట్టలు విప్పుకుంటున్నాడు. కేరియరు లోపునపెట్టిన కుర్రాడు తిరిగొచ్చి హాల్లో నుంచున్నాడు. శ్యామల తువాలు, పంచె తీసుకునివచ్చింది.

"కేరియరుకి పొద్దుట రా అబ్బాయి, మనిమనిషి వొస్తుందో, రాదో తెలీదు" అన్నాడు వెంకటేశ్వర్లు. "సరేనయ్యా" అని వాడు వెళ్ళాడు.

వాచీ తీసి ఇస్తూ వెంకటేశ్వర్లు "తొమ్మిదీ యిరవై అయిందే! నీ భో కాగా యా?" అన్నాడు. శ్యామల చేతుల్లోంచి తువాలు, పంచె తీసుకొని బాయిలరుదగ్గిరకెళ్లాడు.

భర్త తనకేసి చూడలేదు. తను అన్నమాటకు ఏమన్నా అనుకుంటున్నారేమోనని శ్యామల బాధపడింది.

వెంటనే వెళ్లి "నే తోల్లిస్తాలేవండు—" అంది.

"అక్కర్లేదులే... నువ్వు స్నానం చెయ్యవూ?"

"పోసుకున్నా. లేవండి నే తోల్లిస్తా."

"వెళ్లి డాబామీద పక్కలువెయ్" అని వెంకటేశ్వర్లు రెండుబకెట్లూ బాయిలరు దగ్గరకు తెచ్చాడు.

అతని అభిప్రాయం గ్రహించి శ్యామల వెళ్లింది.

నిజానికి అర్థరాత్రప్పుడు రమ్మనడం, అది వారాలూ సెలవులూ వర్కు చెయ్యవలసి రావడం, మర్నాడు ఉదయాన్నే ప్రత్యేకం రావలసుంటే తొలి రాత్రి పదిపదకొండు గంటలవరకూ కబుర్లు చెయ్యడం, ఇలాంటివి వెంకటేశ్వర్లుకు కొత్త కాదు. ఎంత విసుక్కునేది, శ్యామల! వాళ్ళకు పెళ్లాలూ పిల్లలూ ఉండరా, అనేది. ఒకసారి తాలూకాలో వర్కు చేస్తున్నప్పుడు డఫేదారుతో అన్న ఈమాట తాసీల్దారువరకు వెళ్లింది. భార్య అన్నమాటకు అతని బాధ్యత ఏమీ లేదు. కాని ఆమాటను తాసీల్దారు జోకగా మార్చేవరకూ వెంకటేశ్వర్లు ఇబ్బందిపడ్డాడు. జమాబందీల్లో రాత్రిళ్ళు రాకపోవడమూ జరిగేది—ఇంత విసుగు శ్యామల ఏ క్షణమూ చూపించలేదు. "ఇంతేగా వుద్యోగం!" అని ఉద్యోగంపైన నిరసన లేదు. డ్యూటీలో ఎగుడుదిగుడులు ఉద్యోగానికి చెందవు; ఆఫీసర్లుగా వచ్చే వ్యక్తుల్లో మంచిచెడులు ఆ ఉద్యోగాలకు చెందనట్లు.

"ఇంతేగా ఉద్యోగం" అన్న భావం ఇంకో ఉద్యోగి ఉద్యోగంతో సరిపోల్చుకున్నప్పుడు కలగొచ్చు.

కాని ఈ మాట శ్యామల తొందరపడి ప్రయాణపు బడలికా చికాకూ ప్రోత్సహించగా అన్నమాటేగాని లోతాలోచించి అందులో అర్థం తనకు తగలాలని అన్నమాట కాదని వెంకటేశ్వర్లు ఉద్దేశం. రైల్లో తటస్థపడ్డ ఆయన ఉద్యోగం పెద్దది అన్న విషయం దృష్టిలో పెట్టుకొని శ్యామల ఈమాట అన్నదేమో అనుకోడానికి అతనికి ప్రాణం ఒప్పలేదు. ఆ విధంగా ఒక తరంగం వస్తే గట్టిగా తోసివేశాడు.

ఏమైనాసరే ఈవిషయం అతనేమీ ప్రసంగించ దలచలేదు. తనలో ఏమైనా అసంతృప్తి కలిగితే శ్యామలే ఆ విషయం దాచుకోకుండా తెలియజేస్తుందని అతనికి తెలుసు.

కాని అట్లా ఆమెను పరీక్షకు పెట్టటమూ అతని లక్ష్యం కాదు. ఆమెను పరీక్షకు పెట్టె విషయం తెలుసుకోటం తనకూ, ఆమెకూ మధ్యవున్న అనుబంధాన్ని కలుషితం చేస్తుందని అతని భావం. దానిమీగా ఆతను ఇంతవరకూ నిలబడి వున్నాడు.

స్నాన భోజనం అయి డాబామీదకు చేరేసరికి పదిగంటలు కావస్తూంది. ఒక్క చతుర్దశి వెన్నెల విశ్వానికి తెల్లబట్ట కప్పినట్టుంది. తెల్లటి దుప్పట్లమీద తెల్లచీర కట్టుకున్న శ్యామలమీద ఆ వెన్నెలపడి ఆరిపోతాయేమోనని భయపడే అనుభవాల కోరికల్ని వెంకటేశ్వర్లులో రెచ్చగొట్టున్నది. నిశ్శబ్దమయిన ప్రకృతిని సూచిస్తూన్నట్టు శ్యామల మౌనంగా వుంది.


"ఏం, అలావున్నావ్?"

"ఎలా వున్నానూ?"

"అలిసిపోయినట్టుంటేనూ?"

"నేనేం అలిసిపోలేదు. చక్కగా నిద్దర పోయా రైల్లో."

కాని ఆమె మనస్సు స్వాధీనంలోకి తిరిగి రాలేదు. వెన్నెల చూస్తేనే "అతను" జ్ఞాపకం వస్తున్నాడు. తెల్లటి దుప్పటిమీద కనబడని కిరణాలు ప్రసరిస్తున్న చందమామను చూస్తే ఊహలో అతనే మెదులుతున్నాడు. "అతను వెన్నెల్లా ఉన్నాడు" అన్నది తన భావం. అది ఇవాళ్టిది కాదు; ఆనాటిది. విధి తనను అతన్నుంచి విడదీసి ఈనాడు వెన్నెల్లో ఈ తెల్లని అనుభవం రూపం చూపించి పరిహసిస్తూంది. అలిసిపోయి, పాతబడిపోయి, సౌభాగ్యాన్నీ ఫలితాన్నీ మొహం మొత్తించేసిన ఈ


LEUCODERMA
(శ్వేత కుష్టు)
నలవ యెంతమాత్రం భయపడనక్కర లేదు. మావద్ద గల ప్రఖ్యాతి ఆయుర్వేద ఔషధములు సులభముగా, నమ్మకంగా తెల్ల, ఎఱ్ఱ మచ్చలు మాయమైపోయేను, శరీరంలో యే భాగమునందున్నా పోగొట్టును. జనులు తేలుమా ముందూ విజయమునుగూర్చి ప్రకటింపున్నారు. తెప్పూతి. లోనికి మందు సీసా 1 టికి రూ. 15/- మాత్రమే.
Vaidyaraj Ramsharan Lalgupa
(AP.)PO. Rajdhanwar(H.Bagh



# వెన్నెల నీడ

అనుభవం నేడేమో కొత్తగా ఉంది. ఆ సమయంలో వివేకం, జ్ఞానం, ధర్మాధర్మజిజ్ఞాస— వీటన్నిటినీ ఆమెనుంచి వేరుచేసి 'బాడ్ సెల్ఫ్' విజృంభించింది. భర్త పరాయివాడై తను భర్త సమక్షంలో ఏకాంతంగా ఉంటున్నది. ఊహా చిత్రమైన మార్గాలుపట్టి తననుమత్తులో ముంచి ఎక్కడికో తీసుకుపోతున్నది. లక్ష్యమూ మార్గమూ లేని ఆ ఊహవెంట నీరసంగా నిశ్శబ్దంగా పోతూ ఉన్నది. లేదనుకొని లేనిది సృష్టించుకొని బిగిగ బంధపరిచింది. ఆ ఊహాలోంచి వాస్తవానికి వచ్చేటప్పటికి పవిత్రమైన సుఖశిఖరం జారిపోయింది.

అతి గోప్యమైన ద్రోహం అది. దానికి తట్టుకోడానికి ఎంత అనుభవమూ చాలదు.

* * *

"నా కక్కడ బాగా లేదండీ-" అంటూ శ్యామల లేచింది.

కట్టు సవరించుకొని పాపను ఎత్తుకుంది.

"నిలేస్తోందా?"

"ఏమోనండీ - కిందకి పోతానూ?"

"నేనూ రానా?"

"మీ ఇష్టం."

"ఇక్కడ బాగానే వుందే; మంచుకూడా పడేట్టు లేదు."

"......బాబుని తీసుకుపోనా?"

"ఒద్దులే ఉంచు."

తొందరగా మెట్లు దిగివచ్చింది. పాపను ఉయ్యాల మంచంమీద పడుకోబెట్టి టేబుల్ ఫ్యాను కాళ్ళవేపున స్టూల్ మీద ఉంచింది. పక్కనే మంచం వాల్చుకుని ఒట్టిదిండు వేసుకుని దీపం ఆర్పి పడుకుంది.

నిద్ర రావడం లేదు, ఎంత ప్రయత్నించినా. జాగ్రదవస్థలో ఉన్నంతసేపూ ఆలోచన తప్పదు. గుప్పెట్లోనూ సీసాలోనూ శూన్యాన్ని సాధించటం, మస్తిష్కాన్ని ఖాళీగా ఉంచటం ఒకదానికంటె ఒకటి కష్టం. మొదటిదానికి సైన్సు సహాయం లభిస్తుంది. రెండోదానికి భౌతిక సహాయం లేదు. ఆధ్యాత్మిక చింతన, ధ్యానం చేస్తే వీలవుతుంది. వాటిని అలవర్చుకోడానికి కొంత పారిశుద్ధ్యం, పరిపూర్ణతా అవసరం. అవి మొదలయ్యేచోటుకు శ్యామల ఇంకా చేరలేదు.

ఈరోజు ఎంతఅన్యాయం జరిగిపోయింది! అతన్ని చూపించి విధి తనను పరీక్షించి పరిహాసించింది. పరీక్షలో తను నెగ్గలేక చెయ్యకూడని పాపం చేసేసింది. తనలో ప్రవహిస్తున్న రక్తానికి ఆత్మకూ చుట్టరికం లేదు. పైకగుపించని ఈ బాధ తను ఎట్లా భరించడం? భర్త కాదు గదా, ఆత్మకూడా ఈ బాధను పంచుకోదు. తనకు తనే చేసుకున్న ఈ ద్రోహానికి ప్రాయశ్చిత్తంగా తననుంచి తనే దూరంగా పారిపోవాలి. ఎక్కడికి? ఎక్కడికి పోయినా ఈ బాధ తనను వెంటాడుతూనే ఉంటుంది. ఎవరో ఎర్రగా మండుతున్న కొరివితో తనను కాలుస్తున్నారు. శరీరం పాప చింతనాగ్నిలో దగ్ధమై వ్రణాలవుతోంది.

చీకట్లో ఫ్యాను రొదలో వేయి కంఠాలు తనవేపు తిరిగి ఏమేమో అరుస్తున్నట్టుంది. కళ్లు మూసుకున్నా కనబడే ఆ భీకర దుష్ట స్వరూపం తన ప్రతిబింబమే నని ఊహించుకొని చెప్పరాని ఆవేదన అనుభవించింది శ్యామల. మనిషికి ఒంటరితనంకంటె శత్రువూ శిక్షా ఏమున్నాయి?

ఆరేళ్లుగా భర్తతో కాపురం చేస్తూ అతనే తనై తనే అతనై గాటుతప్పని బండిలాగా సరళంగా సంతోషంగా జీవితయానం సాగిస్తున్న తనను ఈరోజు అతను కనబడి తలక్రిందుగా నుంచోబెట్టాడు. సామర్లకోటలో మెయిలు ఎక్కేవరకూ ఉత్సాహంగా ఉన్న తనను ఈ గొడవ ఊహించడానికయినా అవసరం లేని తనను ఇందులో దింపి వేధిస్తున్నాడు. క్రూరుడతను!


పాపం అతనుమటుకు ఏం చేశాడు? అమర్యాదగా గాని అపసవ్యంగా గాని ప్రవర్తించలేదు. తనే అతన్ని గుచ్చి గుచ్చి మీరెవ్వరూ, ఇప్పుడేం చేస్తున్నారు, అని అడిగింది. అతను సాధ్యమైనంత సిగ్గుపడ ఎలా చెప్పనండీ అంటూనే తనకర్థం కాదనుకొని గాబోలు ఇంగ్లీషులో చెప్పాడు. అతన్ని పరకాయించి చూసి ఫలానా అని తెలిసి ఊరుకోక పదే పదే పృచ్ఛించడంలో తనకు తెలియకుండా తనపైన స్వారీచేసే ఒక ఆధిక్య భావావేశం ఉంది. పెళ్ళిచూపులకు వచ్చిన తరవాతకూడా వాళ్లకు ఆస్తిపాస్తులు లేవని తిరస్కరించి ఆనాడు వార్ని తనవాళ్లు అవమానించారు. ఈనాడు నీ వెవరు, నేనెవరో తెలుసుగా, నాకు పెళ్ళయిందిలే; ఇదుగో నా భర్త; నా పిల్లలు మాశావా అని చెప్పుకోబోవడం - ప్రదర్శన - అతన్ని అవమానించడమే. నాడూ, నేడూ క్షణికమైన ఆధిక్యాన్ని పురస్కరించుకుని నిజమయిన విలువను అవమానించిన దోషంతనది- తనే దోషి.


అయినా ఇంత శిక్ష తగదు. చిరకాల సముపార్జితమైన పావిత్ర్యం ఉద్రేకజనకమైన ఒక్క దోషంతో దగ్ధమైపోయి ప్రత్యక్ష దైవం ఎదుటా ఆత్మ ఎదుటా విచారణపొందవలసి రావడం అన్యాయం.

తను చేసిన తప్పయినా సామాన్యమైనదిగా కనుపించదు; ఆత్మసాక్షిగా, భర్త సమక్షంలో అతని పరంగా ఆలోచించి భర్తను స్వల్పానికి తూలనాడింది; భర్తలో అతన్ని ఊహించుకొని మానసిక వ్యభి—ఛీ!



నారసింహ లేహ్యాం
బంగారుతో చేరినది. మేహము, నిక్కాత, నిస్పృహ వగైరా హరించి బలము రక్తవృద్ధికల్గించును. 20లు డబ్బి రు.3-8-0. పోస్టేజి రు.1-1-0
పి. సి. పి. అండ్ కంపెనీ ఆయుర్వేద సమాజం.
పెండేవి (PO) నెల్లూరుజిల్లా.



చీలమండ బెణికిందా?

అమృతాంజనము
కొంచెం రాయండి

వెంటనే గుణం కనిపిస్తుంది
మీకు అమృతాంజనము ఎప్పుడు కావలసివస్తుందో మీకే తెలియదు. ఇంట్లో ఎప్పుడూ ఒక బుడ్డీని ఉంచండి. ఎంతైనా నమ్మకమైనది.

అమృతాంజన్ లిమిటెడ్
14/15, అగ్ చర్చి రోడ్డు, మద్రాసు-4
బొంబాయి-1, కలకత్తా-1, ఢిల్లీ

"భగవంతుడా!" అని ఒక కేక పెట్టింది శ్యామల. కాని అది ఆమెకూ వినిపించలేదు. గాద్గద్యంతో ఆమెకంఠం మూసుకుపోయింది.

* * *

'లెగవండమ్మగోరూ!' అంటూ పని మనిషి లేపేవరకూ శ్యామలకు తెలివి రాలేదు. రేడియోమీద ఉన్న అలారమ్ టైంపీసు చూచింది; "దానికి కీ యిస్తేగా



తిరగటానికి!" అనుకుంటూ. అది ఎనిమిదింపావు చూపిస్తోంది. రేడియో ఆన్ చేసి సరిదిద్దుదామని కీ ఇవ్వబోయింది. గడియారం తిరుగుతూనే ఉంది. ఈయన లేచి కీ ఇచ్చారేమోలే అనుకుంది.

"ఎంత నిద్దరబొయ్యావమ్మా!" అంది పని మనిషి.

"అబ్బ! ఏమిటే నీ సొద!"

"సొదేం దం డమ్మగోరూ! అయ్యగోరు ఆఫీసు కెళ్లిపొయ్యారుగా! సందుమొగల నే నగుపిచ్చి దణ్ణమెడితే యింటి కెల్లమంటిరి.




# బైరి గడ్డపు రాజు

అనగనగా ఒక రాజు. ఆయనకు ఒక కుమార్తె. తాను చాలా అందమైనదని మహాగర్వం. ఒకనాడు పెళ్లి చూపులకు వచ్చిన ఒక రాజకుమారుని చూచి "నీ గడ్డం అలా చీకిరి పీకిరిగా వుందేమిటి బైరిగడ్డపు రాజా" అని వేళాకోళం చేసి నవ్వింది. తండ్రి మండిపడి "రేపు తెల్లవారగానే నా కంటపడే బిచ్చగాడికిచ్చి నిన్ను పెళ్లిచేస్తాను" అని అరిచాడు.



రెణ్ణాళ్లకే మహా అసహ్యంగా వున్న ఓ దరిద్ర మూర్తిని పెళ్లిచేసుకోక తప్పిందికాదు. చిన్న గుడిసెలో కాపురం. కోడి కూయకముందే లేచి ఇంటి పనులన్నీ చక్కపెట్టుకోవలసి వచ్చేది. పనిపాటలు తెలుస్తేగా! ప్రతి పనికీ భర్త తోడురావలసి వచ్చేది. ఈ పనిగాదని బుట్టలు అల్లమన్నాడు. చేతులన్నీ పుళ్లైనాయి. నూలు వడకమంటే సున్నితమైన వేళ్ల నెత్తుర్లు చిమ్మాయి. ముంతలు దాకలు అమ్మమన్నాడు. అమ్ముతూంటే ఒక తాగుబోతు వాటిమీద పడి కుండలన్నిటినీ విరక్కొట్టాడు. చివరకి ఒక రాజు నగరు లోకి సేవకత్తెగా పంపించాడు. అక్కడ వుండగా ఓ రోజు ఆ యింటి రాజకుమారుడు తనతో డాన్సు చేయమన్నాడు. ఉలికిపడి చూచింది. బైరిగడ్డపురాజు! పరిగెత్తబోతే రాజు చెయ్యిపట్టుకొని "నా ముద్దుల రాణీ-భయమెందుకు? నీ గర్వం అణచడానికి మారు వేషంతో వచ్చాను. నేనే నీ భర్తను. చింతించకు. నువ్వుపడిన బాధ, కలిగిన అవమానం మర్చిపోయేందుకు ఇది అందుకో" అని ఒక అందమైన ప్యారీవారి బిళ్లలడబ్బా ఇచ్చాడు. ఆనందంతో అందిపుచ్చుకుంది. తరువాత ఇద్దరూ సుఖంగా జీవించారు.

నీతి: Parry's ప్యారీవారి బిళ్లల

పారితోషికంతో ఎప్పుడూ అందరినీ సంతోషపెట్టవచ్చు



ప్యారీవారి బిళ్లలు ఎంతో రుచికరమైనవి, శుభ్రమైనవి, పుష్టికరమైనవి. విడిగాగాని ప్యాకీసు డబ్బాలలోగాని కొనుక్కోవచ్చు.

తయారీ:
ప్యారీస్ కన్ఫెక్షనరీ లిమిటెడ్, మద్రాసు.

తముగు తెగిసేవున్నా గనుకుంటుండా!" అని చదివింది పనిమనిషి.

శ్యామలకు పూర్తిగా తెలివొచ్చింది. అయితే టైము ఎనిమిదింపావు అయిందన్న మాట. వంకలేకుండా విషయం ఆమెకు తోచ్చేగాదు. పిలుపులు పడుతున్నా సరే డ్యూటీకి ఎగనామం పెట్టడు. రాత్రి కబురొచ్చిందో లేదో పొద్దుటే లేచి వెళ్ళాడన్నమాట.

"సరే నీళ్ళుతోడు బాయిలర్లోకి" అంటూ గదిలోకి వెళ్ళి టూత్ బ్రష్ తెచ్చుకుంది శ్యామల.

"బాయిలేర్లో నీళ్లు కాగుతుండా యమ్మగోరూ!"

"సరే కుంపటి వలిగించు. డాబామీద చిన్నయ్యగారింకా పండుకున్నాడు గాబోలేప తీసుకురా!—"

ఏమీ లేదు. చిన్నయ్యగారు లేచి వాళ్ళ నాన్నగారితో కాఫీ తాగేసి పెరట్లోకి వెళ్ళి ఆడుకుంటున్నాడు. కుంపటి పక్కన కాఫీ గిన్నెలూ కుంపటిమీద సన్నగా కాగుతున్న పాలూ. అనుమానించి మేకున ఉన్న ఫ్లాస్కు చూస్తే బరువుగా ఉంది.

శ్యామల సిగ్గుతో చచ్చిపోయింది. రాత్రి ఆ దిక్కుమాలిన ఆత్మపరిశీలన తప్పించుకోడానికి పీల్లేని దైంది. అందులో ఎప్పుడు నిద్దరపట్టేసిందో. ఆయన పాపం తెల్లవారు జామున చాలా తొందరగా లేచుండాలి. పాలు పిండే మనిషి బర్రెను తీసుకుని అయిదు కొట్టకముందే వచ్చేస్తుంది. అప్పుడనగా లేచి ఈ పనులన్నీ చక్కబెట్టి ఎనిమిది ప్రాంతంలో ఆఫీసుకు వెళ్ళాడన్నమాట. ఇవన్నీ చూసి పనిమనిషి నవ్వుతోంది కూడాను. ఛీ; మొద్దు నిద్దరా నేనూను! ఎంతపనైంది! అనుకుంది.

పిల్లలిద్దరికీ నీళ్ళుపోసి తను పోసుకుని వంట పూర్తిచేసేసరికి పదిన్నర దాటింది. వేడి వేడన్నం పిల్లలిద్దరికీ పెట్టేసి ఇవతలికి తీసుకొచ్చింది. వీధి తలుపు చప్పుడైంది.

అఫీసు జవాను.

"అయ్యగారు తొందరపనుండి బందరెళ్ళారండి. రాగవయ్యగారి దగ్గిర రుచ్చుకున్నారండి యిరవై రూపాయలు. తమర్ని అడిగి వారి కియ్యమన్నారండి. ఇదిగో చీటి."

సరిగా మెదడులో ఇమడలేదు శ్యామలకి.

"బందరెళ్ళారూ?"

"ఔనండి."

"ఎందుకూ?"

"ఏదో అర్జంటు పనిటండి. దొరగారు బంగళాకి పిలిపిచ్చుకుని జీపులో ఎక్కించుకు పొయ్యారండి. కలెక్టరుగారి మీటింగుంటండి."

"భోజనమో?"

"ఇంక భోజన మేంటండి; ఎవరూ దిన్లా. అమీన అయ్యగారు డబ్బులెచ్చుకోలేదని యిదవుతావుంటే రాగవయ్యగారిల్లు దగ్గరగదాని నే బోయి దెచ్చిచ్చా."

చీటి చూసింది శ్యామల. ఇంట్లో కెళ్లి డబ్బు తెచ్చియిచ్చింది.

"రాత్రి కొచ్చేస్తారుగా!"

"ఎట్ట దెలుసుద్దండి? ఎళ్టం మనిష్టం గాక పాయె. రాటం మనిష్టమా?" అని వాడు వెళ్ళిపోయాడు.

దిగాలుపడి కూచుంది శ్యామల.

అర్జంటుపనులు వస్తూనే ఉంటాయి. ఇంటికి వచ్చి చెప్పి వెళ్ళకూడదా? చేతిలో డబ్బు లేకపోయినా ఇంటికి రావాలని బుద్ధి పుట్టలేదు. రాఘవయ్యకు కబురుచేసి - తిండీ తిప్పలూ లేక కట్టుబట్టలో అప్పుచేసి వెళ్ళి పోవాలా? ఇది ఎప్పటి డ్యూటీకాదు. ఇందులో ఏదో ఉంది. తన మాటా ప్రవర్తనా గురించి తనను శిక్షిస్తున్నాడా భర్త?

కబురు తెచ్చిన జవాను! వాడి మాటలు! కొంచెం తిన్నగా ఏడవకూడదూ వాడైనా? వాడి కంఠా తెలుసల్లే ఉంది!

ఆలోచనల్తో ఆశ్వాసల్తో శ్యామల అలాగే గంటలు గడిపేసింది. మధ్య మధ్య పిల్లల ఆట, నిద్రపోవడాలు, కిటికీ రెక్కల చప్పుళ్ళు, పోష్టుమన్ కేక - ఇలాటివి స్వల్పంగా కదిల్చినా ఆలోచనలనుంచి తప్పించుకోలేకపోయింది.

సాయంకాలం హెడ్డుమాస్తా శంకరం గారు ఇంటికి వస్తాడు గదా; ఆయన్నడిగితే వివరం తెలుస్తుందనీ, అప లాయనతో కలిసి భర్త వచ్చేస్తాడనీ కొంత ఆశ. అతనికోసం చూడగా చూడగా చివరికి రాత్రి ఎనిమిదిన్నరకు వచ్చారు. రిక్షా వాళ్ళింటిదగ్గర ఆగగానే గబగబా వెళ్ళింది శ్యామల.

"ఏమమ్మాయీ ఇట్లా వొచ్చావూ? రా, కూర్చో!" అంటూ లోనికి వెళ్ళాడాయన.

హెడ్డుమాస్తాగారి భార్య వచ్చి "శ్యామలా యేమిటే, వోహోహో-రామ్మా రా. ఏమిటి విశేషాలు? చెల్లెలు పెళ్లి విశేషాలు చెప్పు ముందుగా!" అంటూ పలకరించింది.

శ్యామలకు ఇబ్బందిగా ఉంది.

కోటూ పాగా తీసేసి శంకరంగారు ఇవతలి కొచ్చారు. "ఏమమ్మాయీ, పొద్దుపోయొచ్చావూ? మీ ఆయన రాలేదట్టుందే బందర్నించి?" అన్నాడు.

"మరేనండీ— సాయంకాలాని కొస్తానని కబురు పెట్టలేదు మీకు తెలుసేమోనని—

"తెలిసే దేముందీ? వెళ్లినవాళ్ళంతా వొచ్చేశారుగా!"

"అందరూ వొచ్చేశారాండీ?"

"ఆ, అంతా వొచ్చేశారు! రేపు శనివారం లోపుగా బిజినెస్ రిటర్న్సు పంపాలి. ప్రతీవాడి సీట్లోనూ వర్కు హెవీగా వుంది. ఇవాళ కలెక్టరు కాన్ఫరెన్సు. క్యాంపు క్లర్కుకి జ్వరమైతేనూ మీ ఆయనకి సైనో తెలుసుగదాని సబ్కలెక్టరు వెంబడేసుకు పొయ్యాడు. వాళ్లంతా సాయంకాలానికే వొచ్చేశారు. మరి యీన ఎవరన్నా ఫ్రెండ్సుతోవుండి బస్సులోగాని వస్తాడేమో!"

*　　*　　*

ఆ మర్నాడు సాయంకాలం హెడ్డు




చిత్రకారుడు—ప. వం[illegible]

మాస్తా శంకరంగారి వచ్చాడు.
"అమ్మాయీ!" అని పిల్చాడు.

శ్యామల గదిలోంచి హాల్లోకి వచ్చింది. కొంగుపట్టుకొని అబ్బాయి వచ్చాడు. వాడి చేతుల్లో పిప్పరమెంట్ల ప్యాకెట్టు ఒకటి పెట్టాడు శంకరంగారు.

"అదేమిటండీ—" అని వారించింది శ్యామల.

# వెన్నెల నీడ

"అబ్బే ఏం లేదమ్మా—పసిపిల్లల దగ్గరికి ఉత్తచేతుల్తో రాకూడదని_"

శ్యామల మొహం పొంగి కళ్లు బరువుగా ఉన్నవి.

"ఏమమ్మాయీ అట్లా వున్నావు? ఇన్నాళ్లా రాలేదుగా వంక పెట్టేవ్వర్లు?_ఎటు పోయ్యాడు?"

"వారి పని పూర్తిగా లేదేమోనండి బందర్లో!"

"వారి పనీ నా పనీ అనెక్కడుందమ్మా_ ఇదంతా సబ్కలెక్టరు పనీ గవర్నమెంటు



పనీ-అయినా నాకు తెలియని పనేముందతనికి బందర్లో మట్టుకు?-లేదు! ఇంకేదో ఏదో వుంది!-అయితే అమ్మాయి. ఒక్కటడుగుతాను. ఏమనుకోకుండా చెబుతావూ"?

శ్యామల పరిస్థితి అయోమయంగా ఉంది.

"నా అనుమానం ఏమిటంటే-ఏమన్నా పోట్లాడి వెళ్ళాడా అని! పెళ్ళికి గదా వెళ్ళారు! అక్కడ లాంఛనాలూ వాటి విషయంలో లేదా యింకో నాలుగురోజులక్కడుంపటం విషయంలో ఏదన్నా మాటా మాటా అనుకున్నారేమో ఒకవేళ - చూడమ్మాయీ ఇది ఎలాంటి టైమంటే, బిజినెస్సు రష్ సీజను టైము. అందరూ కష్టపడి పనిచెయ్యాలి. రెండు రోజులు ఆబ్సెంటయినాడంటే అతనికెంత నష్టం!_అసలే పదిరోజులు సెలవు వాడేశాడు-పనిక్కి ఎప్పుడూ ఎగనాం పెట్టడే అతను; నువ్వు చూస్తే ఇట్లా వుంటివి_అతనేమో తొందరపడే మనిషి కాదు-ఇట్లా ఎందుకు చేశాడో మరి? నాతో చెప్పమ్మా ఏదన్నా వుంటే_మీ ఫాదర్లాంటి వాణ్ణి!"

శ్యామల మాటాడలేదు. రాతిబొమ్మలాగా నించుంది. దుఃఖం పొంగి వస్తూంది.

"సరేలే, నే వెళ్ళొస్తా. ఇప్పుడో ఇహనో వస్తాడనే అనుకుందాం. రాగానే కాస్త నాకు కనబడమని చెప్పు-"

వెళ్ళాడు.


ఈసారి శ్యామలకు దుఃఖం ఆగలేదు. ఏడ్చేసి అలిసిపోయిందామె. ఏదీ మామూలుగా జరగటం లేదు మూడు రోజులూ మూడు యుగాలైనై. ఇది ఇంకా ఇలా దేనికి దారి తీస్తుందో!-పోట్లాడుకున్నారని అనుకుంటున్నారన్న మాట. ఇది అక్షరాలా హెడ్గుమాస్తాగారి ఇంటిలో పల్కుంచి వచ్చిన బులెటెన్. సందేహంలేదు. అయితేనేం; ఇది ఆఫీసులో ప్రాకటానికి ఎంతో సేపు పట్టదు. శంకరంగారు ఏం చెప్పదల్చుకున్నా గుమాస్తాలందరూ చుట్టూ చేరుతారట.

గుమాస్తాలందరిమధ్యా ఈ విషయం చెప్పడమూ, వాళ్ళు నవ్వుకొని వాళ్ళ ఇళ్ళల్లో, ఆ ఇల్లాళ్ళు పక్క, ఎదురు ఇళ్ళల్లో, వాడల్లో చెప్పడమూ, తమకు జరగని గృహ కల్లోలం గాఢంగా రూపొందడం ఊహించుకుంది శ్యామల. ఆమె హృదయం కల్లోలమైంది. ఊహ భయంకర మార్గాలు పట్టింది.

విధి తనను ఎందుకిలా పరిహసిస్తూంది?

తొమ్మిదైంది. భోజనంమీద అపేక్ష కలగలేదు. వంటింట్లో అన్నీ చక్కబెట్టుకొని పడదామని లేచింది. తలుపు చప్పుడైంది. ఉలిక్కిపడింది శ్యామల.

తలుపు తెరుచుకొని వెంకటేశ్వర్లు లోనికి వచ్చాడు. బుట్టతో మామిడిపళ్ళు కాబోలు తీసుకొని రిక్షా అబ్బాయి వెనకాలే వచ్చాడు.




"నాన్నా అమ్మవస్తోంది తమ్ముణ్ణెత్తుకో."
చిత్రకారుడు—జె. రామమోహన్ (గుంటూరుజిల్లా)

రిక్షా అబ్బికి డబ్బులిచ్చి పంపేశాడు వెంకటేశ్వర్లు.

"సారీ శ్యామలా! చెప్పకుండా వెళ్ళానూ!" అంటూ వెంకటేశ్వర్లు గదిలోకి వెళ్ళాడు.

శ్యామల ఎక్కడున్న దక్కడే నిలబడిపోయింది.

వెంకటేశ్వర్లు రెండు నిమిషాల్లో ఇవతలికొచ్చాడు; బట్టలు మార్చుకుని.

"కాళ్ళు కడుక్కోండి."

"ఏమిటి, భోజనమా? ఉహుఁ. దార్లోనే ఆగి హోటల్లో తినొచ్చాను; మళ్ళీ యింత రాత్రిప్పుడు నువ్వేమవస్థ పడతావనీ—"

శ్యామల మళ్ళీ అదిరిపడ్డది.

"నన్నెందుకలా అన్యాయం చేస్తున్నారూ?" అని అడిగింది. అణుచుకోలేని భావాలను తెలియజేయటానికి ప్రారంభించిన ఈ వాక్యం బరువుగా ముక్కముక్కలుగా వచ్చింది. ఆమెకు ఏడుపు ఆగలేదు.

"ఛాఛా, ఏడుస్తావేం!" అన్నాడు వెంకటేశ్వర్లు దగ్గరగావచ్చి.

"నాకు తెలుసు. నాకేం చెప్పకండి. నేను తప్పుచేస్తే నన్ను దండించండి. కాని యిలాగా?" అని కన్నీళ్ళలోంచి గాద్గద్యంలోంచి అన్నది.

వెంకటేశ్వర్లు నీరయిపోయినాడు. దుఃఖించటానికి శ్యామలకెంత అనుభవం లేదో ఊరడించటానికి అతనికి అంతకంటే అనుభవం లేదు.

"లేదు శ్యామలా_నువ్వేం తప్పు చెయ్యలేదు-ఛీ ఛీ తప్పు కాదూ, ఏమిటా మాటలు? నేను చెప్పకుండా వెళ్ళినందుకేగా! పాపం మూడు రోజులూ పూట పూటా వొండుకుని చూశావు కాబోలేం - సారీ శ్యామలా. మనం కాకినాడెళ్ళే ముందు అమ్మ నూతిదగ్గర కాలు జారి పడిందని లెటరొచ్చిందిగా? చూదామని మావూరెళ్ళాను. కాకినాణ్ణుంచి వొచ్చేప్పుడే దిగుదామంటే మన సొప్పలేదు. సరిగ్గా పంథొమ్మిదికి డ్యూటీలో ఉండాలని సబ్కలెక్టరు ముందుగా చెప్పాడు. బందర్లో కాన్ఫరెన్సు అయినాక ఈ రెండు రోజుల్లో పబ్లిక్ హాలీడేస్ కదాని అడిగితే పోయి రమ్మన్నాడు. అబ్బ! ఎట్లా అయిపోయినావు - ఏమిటే కళ్లు! ఎంతసేపట్నుంచీ ఏడుస్తున్నావ్?"

శ్యామల శరీరమే ఆర్తమైపోయింది. భర్తకేసి ఒక్కసారి నిమీలిత దృష్టి సారించి కాళ్ళదగ్గర చతికిల బడ్డది. రెండు కాళ్ళనూ పెనవేసుకుని "నన్ను క్షమించండి. మీ మనస్సు కష్టపెట్టాను. తప్పు చేశాను, పాపిష్టి దాన్ని—" అన్నది ఆ కాళ్ళమీద తల ఆనించి.

అక్కడికి విడుదలైన నిట్టూర్పులో భూభారం అంతా ఉంది. పాపానలంలో మసి పంకిలమైన హృదయం పశ్చాత్తాపపు తరణిలో ప్రక్షాళితమైనట్లు శ్యామల తేలిక పడింది.

"ఏ తప్పూ లేదు-లేలే అన్నం తిందువు గాని_" అన్నాడు వెంకటేశ్వర్లు ఆమెను లేవదీస్తూ. ★